శుభ
# తెలంగాణ

RNI-TELTEL/2017/72695

10 జూలై 2023

సోమవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :125

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



## వైభవంగా లష్కర్ బోనాలు

**బోనమెత్తిన ఎమ్మెల్సీ కవిత..**
**స్వాగతం పలికిన ఆలయ అధికారులు**

మహంకాళి అమ్మవారికి కేసీఆర్ దంపతుల ప్రత్యేక పూజలు...

నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

సతీసమేతంగా అమ్మవార్రి ఆలయానికి వచ్చిన సీఎం కేసీఆర్

అమ్మవారికి స్వయంగా పట్టువస్త్రాల సమర్పణ

బంగారు బోనంతో మహంకాళి ఆలయానికి తరలివచ్చిన కవిత

హైదరాబాద్(శుభ తెలంగాణ):సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బోనాన్ని సమర్పించారు. ఆమె స్వయంగా బోనం ఎత్తుకుని ఆలయానికి వచ్చారు. ఆమె వెంట బీఆర్?ఎస్? నేతలు ఉన్నారు. బోనాల జాతరకు ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. ఆలయాన్ని బంతి పూలు, పూల తోరణాలు, వేపాకు, విద్యుత్ దీపాలతో సుందరంగ అలంకరించారు. అమ్మవారిని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,

వివరాలు 2లో..

## రాజకీయాలు మాట్లాడే హక్కు గవర్నర్లకు కూడా ఉంది



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాజకీయాలు మాట్లాడే హక్కు గవర్నర్లకు కూడా ఉందని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. రాజకీయ చర్చల్లో పాల్గొనడానికి రాజకీయ పార్టీల నేతలకు ఉన్న హక్కు గవర్నర్‌లకు ఉందని ఆమె తెలిపారు. గవర్నర్లు రాజకీయాల గురించి చర్చించడం మానుకోవాలని తమిళనాడు బీజేపీ చీఫ్ కె. అన్నామలై ఇటీవల చేసిన వ్యాఖ్యలను గానూ తమిళిసై ఈ కామెంట్స్ చేశారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవితో పాటు ఇటీవలి రాజకీయ పరిణామాలను అన్నామలై ప్రస్తావించారు . గవర్నర్లు రాజకీయాల గురించి చర్చించడం, క్రమం తప్పకుండా విలేకరుల సమావేశా లు నిర్వహించడం

వివరాలు 2లో..

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ దందాలు బయట పెడతం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వనన్న మాటకు తాను కట్టుబడి ఉన్నానని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కు ఇంకా 58 రోజుల టైమ్ మాత్రమే ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ దందాలు బయట పెడతామని పొంగులేటి హెచ్చరించారు.

బీజేపీతో రాత్రి, మజ్లిస్ తో పగలు ఆలయ్ బలయ్ గా కేసీఆర్ ఉంటారని,

వివరాలు 2లో..

## గవర్నర్ ను బర్తరఫ్ చేయండి.. రాష్ట్రపతికి లేఖ రాసిన స్టాలిన్



హైదరాబాద్(శుభ తెలంగాణ):తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని బర్తరఫ్ చేయాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు సీఎం స్టాలిన్. హోదా మరిచి రాజకీయ నేత స్థాయిలో గవర్నర్ స్థాయిలో విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లుల

వివరాలు 2లో..

## ఉత్తరాది రాష్ట్రాల్లో వర్ష బీభత్సం... 12 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరాఖండ్ లో భారీ వర్షాలు

అకస్మిక వరదలతో భయాందోళనలో ప్రజలు

జమ్మూ కశ్మీర్ ల్లో నలుగురి మృతి

ఉత్తరాఖండ్ లో గంగానదిలో పడిన కారు... ముగ్గురి మృతి

హిమాచల్ ప్రదేశ్ లో భారీ వర్షాలకు ఐదుగురి బలి

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలతో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. జమ్మూ కశ్మీర్లో భారీ వర్షాలకు దోడా ప్రాంతంలో కొండచరియలు బస్సుపై పడగా, ఇద్దరు మృతి చెందారు. పూంచ్ సెక్టార్ లోనూ విషాదం నెలకొంది. హఠాత్తుగా వరద నీరు దూసుకురావడంతో ఇద్దరు జవాన్లు గల్లంతయ్యారు. వీరి మృతదేహాలు నేడు లభ్యమయ్యాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ వర్షబీభత్సం నెలకొంది. ఉత్తరాఖండ్ లో భారీ వర్షాలకు గంగా నది



ప్రమాదకర రీతిలో ప్రవహిస్తోంది. గంగా నదిలో ఓ కారు పడిపోయిన ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురి

వివరాలు 2లో..

## సిర్పూరు పేపర్ మిల్ యాజమాన్యంతో కేటీఆర్, కోనప్ప కుమ్మక్కు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):**సిర్పూరు పేపర్ మిల్ యాజమాన్యంతో మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే కోనప్ప కుమ్మక్కై, రహస్య ఒప్పందంతోనే కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాగజ్ నగర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో సిర్పూరు పేపర్ మిల్

వివరాలు 2లో..



## బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టడంతో యువత నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు భర్తీ చేయాల్సిన ఉద్యోగాలను కూడా ఇప్పటికీ భర్తీ చేయలేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వ్యవస్థ ఇప్పటికీ అలానే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..



## విభజన హామీల ఊసేత్తని మోదీ..

**కూనంనేని సాంబశివరావు**



హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రధాని వరంగల్‌టూర్ నిరాశ మిగిల్చిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, విభజన హామీల ఊసే ఎత్తకపోవడం దారుణమని పేర్కొన్నారు. జులై 9న కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న సీపీఐ పార్టీని బీజేపీ ప్రభుత్వం అణచివేస్తోందని ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వే కోచ్? ఫ్యాక్టరీ సాధించుకోవడానికి పాదయాత్ర చేస్తామని తెలిపారు. బీజేపీ రాష్ట్రాధ్యక్షుడిగా

వివరాలు 2లో..

# వైభవంగా లష్కర్ బోనాలు

- మొదటి పేజీ తరువాయి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డి, సీఎస్ శాంత కుమారి దర్శించుకున్నారు. బంజారాహిల్స్ లోని తన నివాసం నుంచి ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ శ్రేణులతో భారీ బందోబస్తుతో బయల్దేరారు. ఆలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారికి సాక, ఫలహారపు బండ్లు, తొట్టెల ఊరేగింపు, పోతరాజుల నృత్యం, బలిగంప, అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అమ్మ దర్శనం కోసం వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేసినట్లు తలసాని చెప్పారు. ఉత్సవాలను స్క్రీన్?పై చూసేందుకు ఆలయం చుట్టూ ఆరు ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం, అంజలి థియేటర్ ప్రాంతాల్లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మూడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. జనరల్ బజార్, మహంకాళి పోలీస్? స్టేషన్ల వద్ద అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు.

**ఘనంగా ఉజ్జయిని బోనాలు.. దర్శించుకున్న ప్రముఖులు**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. ఆలయాన్ని బంతి పూలు, పూల తోరణాలు, వేపాకు, విద్యుత్ దీపాలతో సుందరంగ అలంకరించారు. అమ్మవారిని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్?రెడ్డి, రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్?రెడ్డి, సీఎస్ శాంత కుమారి దర్శించుకున్నారు. బంజారాహిల్స్ లోని తన నివాసం నుంచి ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ శ్రేణులతో భారీ బందోబస్తుతో బయల్దేరారు.

ఆలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారికి సాక, ఫలహారపు బండ్లు, తొట్టెల ఊరేగింపు, పోతరాజుల నృత్యం, బలిగంప, అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అమ్మ దర్శనం కోసం వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేసినట్లు తలసాని చెప్పారు. ఉత్సవాలను స్క్రీన్‌పై చూసేందుకు ఆలయం చుట్టూ ఆరు ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం, అంజలి థియేటర్ ప్రాంతాల్లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మూడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. జనరల్ బజార్, మహంకాళి పోలీస్ స్టేషన్ల వద్ద అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు.

**ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కేసీఆర్**

లష్కర్ బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు బారులు తీరారు. కాసేపటి క్రితమే ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి సీఎం కేసీఆర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న కేసీఆర్.. ప్రత్యేక పూజలు చేశారు. కేసీఆర్ వెంట మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. భారీగా భక్తులు, వీఐపీల తాకిడితో ఆలయవం కిక్కిరిసిపోయింది. ఇవాళ ఉదయం తలసాని శ్రీనివాస్ యాదవ్ తొలి బోనంతో ప్రారంభమైన ఉత్సవాలు రేపు కూడా కొనసాగనున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, బోనం సమర్పించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి ఇంద్రకరణ్?రెడ్డి, సీఎస్? శాంతి కుమారి అమ్మవారిని దర్శించుకున్నారు.

# సిర్పూరు పేపర్ మిల్ యాజమాన్యంతో కేటీఆర్, కోనప్ప కుమ్మక్కు

- మొదటి పేజీ తరువాయి

(ఎస్పీఎం) కార్మికులతో ఆదివారం (జులై 9న) ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పేపర్ మిల్ కంపెనీ యాజమాన్యం మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కోనప్ప చేతిలో బందీలై.. కార్మికుల కష్టాలను పరిష్కరించడం లేదన్నారు. పేపర్ మిల్ లో పనిచేసే కార్మికులకు చెల్లించే వేతనాల్లో.. స్థానికులకు, స్థానికేతరులకు తీవ్ర వ్యత్యాసం ఉందని చెప్పారు. ఎస్పీఎం కార్మికుల పిల్లలకు ఉచిత విద్య అందడం లేదన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కార్మికులకు సరైన వైద్యసేవలు కూడా అందడం లేదన్నారు. చివరకు కంపెనీలో పని చేసే కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కూడా లేని దౌర్భాగ్య స్థితిలో పేపర్ మిల్ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.30 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కంపెనీలో పనిచేసే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. సిర్పూరు పేపర్ మిల్ కు ప్రభుత్వం అనేక రాయితీలు ప్రకటించినా కార్మికులకు మాత్రం న్యాయం జరగడం లేదన్నారు. కార్మికులు పక్షాన స్థానిక ఎమ్మెల్యే కోనప్ప, మంత్రి కేటీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్పీఎం కంపెనీ కార్మికుల ఎన్నికలు జరపడం లేదని ఆరోపించారు. కంపెనీ నుంచి వచ్చే కలుషిత గాలి, నీరుతో ఇక్కడి ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. కార్మికుల పిల్లల చదువులకు నోట్ పుస్తకాలు కూడా కంపెనీ ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. స్థానికులకు కంపెనీలో ఉద్యోగాలు దొరకడం లేదన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ .. ఎమ్మెల్యే కోనేరు కొనప్ప మాత్రం సిర్పూర్ ప్రాంతాన్ని దోచుకోవడానికే ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వచ్చారని ఆరోపించారు. పేదల కష్టాలు తీర్చేందుకే ఉన్నత ఉద్యోగం వదిలి, తాను రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. కార్మికులకు, పేద ప్రజలకు అండగా, తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు ఆలోచించాలని కోరారు. "మీ కోసమే సిర్పూర్ వస్తున్న.. మీ బిడ్డగా ప్రజలందరూ ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలి" అని కోరారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కార్మికులు తమ సమస్యలు ఏకరువు పెట్టారు.

**బోనాల ఉత్సవాల్లో ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో నిర్వహించిన ఆషాడం మహంకాళీ బోనాల ఉత్సవాల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో.. సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. మహంకాళీ తల్లి దయ అందరిమీద ఉండాలని వేడుకున్నారు. అంతకుముందు.. డప్పు చప్పులతో ర్యాలీగా మహంకాళీ దేవాలయం వద్దకు బయలుదేరారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బోనాల ర్యాలీలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్ చార్జ్ అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, నియోజకవర్గ అధ్యక్షులు రాంప్రసాద్, దుర్గం ప్రవీణ్, సోయం చిన్నయ్య, మహిళా నాయకురాలు లీలా గౌడ్ పాల్గొన్నారు.

# రాహుల్ తో కాంగ్రెస్ జోష్ పెరుగుతోందా ?

రాహుల్ గాంధికి నిక్ నేమ్ పప్పు. ఈ పేరు దేశవ్యాప్తంగా చాల పాపులర్. రాహుల్ కు ఈపేరు ఎందుకొచ్చిందంటే తన వ్యవహార శైలివల్లే అని చెప్పాలి. ఎంతోగొప్ప గాంధీ కుటుంబం నుండి వచ్చినా అందుకు తగ్గట్లుగా వ్యవహరించేవారు కాదు. రాజకీయంగా ఆనాసక్తి ఏ విషయంలోను సీరియస్ ఉండకపోవటం సభల్లో ఎంత గంభీరంగా మాట్లాడినా చివరకు ఏదో పనికిమాలిన మాటలు మాట్లాడి అప్పటివరకు మాట్లాడిన మాటల్లోని సీరియస్ నెస్ ను తానే తగ్గించయటం లాంటి చేష్టలు చేసేవారు. అందుకనే రాహుల్ ను పప్పు అనేవారు. సీన్ కట్ చేస్తే కొద్దిరోజులుగా రాహెల్ వ్యవహారశైలిలో బాగా మార్పు కనబడుతోంది. తాజాగా హర్యానా పర్యటనలో సోనేపట్ లో పొలంలోకి దిగి ట్రాక్టర్ తో పొలాన్ని దున్నారు. ఢిల్లీ నుండి సిమ్లాకు బయలుదేరిన రాహుల్ మధ్యలో సోనెపట్ లో ఆగారు. మార్గమధ్యలో ఇలా చాలాచోట్ల రాహుల్ ఆగిపోయి ప్రజలతో మమేకమయ్యారు. ఒకవిధంగా చెప్పాలంటే భారత్ జోడోయాత్రతోనే రాహూల్ స్టైల్ మారిపోయిందనే అనుకోవాలి. కన్యాకుమి నుండి కాశ్మీర్ దాకా జరిగిన భారత్ జోడోయాత్రలో రాహుల్ కొన్ని



వేలమందితో ఇంటరాక్టయ్యారు. మార్గమధ్యలోని గ్రామాలు పట్టణాలు నగరాల్లో పాదయాత్ర చేస్తు మామూలు జనాలతో మాట్లాడారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాను కూడా ప్రజల్లో ఒకడిగా కలిసిపోయారు. కొన్ని నెలలపాటు ప్రజల్లో తిరగటంతో రాహుల్ పైన పడిన పప్పు అనే ముద్ర కొంతవరకు తొలగిందనే చెప్పాలి. ఇదే సమయంలో మార్గమధ్యలోని సభల్లో మాట్లాడుతు నరేంద్రమోడీ ప్రభుత్వంపై పదునైనా విమర్శలు ఆరోపణలు చేయటంతో రాజకీయాల్లో రాహుల్ సీరియస్ అయ్యారని అర్ధమైంది.

జోడోయాత్రలోనే కర్నాటకలో చేసిన పాదయాత్ర ప్రభావం మొన్నటి ఎన్నికల్లో పాజిటివ్ గా కనబడింది. అలాగే ఎన్నికల్లో భాగంగా ప్రచారం కోసం రాహుల్ బాగా సీరియస్ గా ప్రచారంచేశారు. ఇంత సీరియస్ గా గతంలో ఏ ఎన్నికల్లోను రాహుల్ ప్రచారం చేయలేదు. రేపటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపోటములను పక్కనపెట్టేస్తే రాహుల్ లో పరిణతి చెందిన నేత కనిపిస్తున్నారు. ఇదే పద్దతిని కంటిన్యుచేస్తే తొందరలోనే దేశంలోని ముఖ్యమైన నేతల్లో రాహుల్ కీలక స్థానం సంపాదించుకోవటం ఖాయం.

# లెక్క తప్పిందట..లెంపలేసుకున్న పవార్



పార్టీ నిట్టనిలువుగా చీలిపోయిన వారంరోజుల తర్వాత ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ తన తప్పు తెలుసుకున్నారు. తప్పయిపోయింది క్షమించమని లెంపలేసుకుని పార్టీ నేతలను వేడుకున్నారు. నాశిక్ లోని యోలా పట్టణంలో జరిగిన పార్టీ మీటింగులో మాట్లాడుతు పార్టీ ప్రస్తత పరిస్ధితికి ఎవరినీ బాధ్యుణ్ణి చేయటం తనకు ఇష్టంలేదని తప్పంతా తనదే అని అంగీకరించారు. పార్టీ చీలికకు తానే బాధ్యత వహిస్తానని బహిరంగంగా చెప్పుకున్నారు. మొత్తానికి వారంరోజుల తర్వాత శరద్ పార్టీ మీటింగు పెట్టడమే ఆశ్చర్యంగా ఉంది.

ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే 84 ఏళ్ళల్లో కూడా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా తానే ఉండాలని కోరుకోవటమే శరద్ చేసిన తప్పు. అధ్యక్షపదవికి రాజీనామా చేస్తున్నట్లు చిన్న నాటకం ఆడారు. నాటకం ఎందుకాడారంటే పార్టీపై తన పట్టు ఎంతుందనే విషయం తెలుసుకునేందుకే. పార్టీపై తనపట్టు ఎంతుందో తేలిపోయిన తర్వాత తనిష్టారాజ్యంగా వ్యవహరించారు. అదే చివరకు పార్టీ చీలికకు కారణమైంది. తాను జాతీయ అధ్యక్షుడిగా ఉన్నపుడు నియమించిన రెండు వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల్లో ఒకటి కూతురు సుప్రియా సూలేకి అప్పగించారు. ఇక్కడే శరద్ తప్పుచేశారు. ప్రెసిడెంటుగా తానుండగా వర్కింగ్ ప్రెసిడెంటుగా మళ్ళీ కూతురెందుకు ? శరద్ తర్వాత స్ధానాన్ని ఎప్పటినుండో కోరుకుంటున్న అజిత్ పవార్ తో ఒకసారి మాట్లాడాల్సింది. అజిత్ తో మాట్లాడుంటే ఆయన మనసులోని మాటేమిటో బయటపడేది. వర్కింగ్ ప్రెసిడెంటుగా అజిత్ ను నియమించి తర్వాత ఎప్పుడో వీలుచూసుకుని అధ్యక్ష పగ్గాలు కూతురికి అప్పగించుంటే సరిపోయేది. కానీ శరద్ రివర్సులో వ్యవహరించటంతోనే అజిత్ కు మండింది.

అందుకనే ఏకంగా పార్టీనే చీల్చేశారు. కొద్దిరోజుల తర్వాత ఏదో అనారోగ్యంపేరుతో కూతురికి పగ్గాలు అప్పగించాలని శరద్ అనుకునుంటే పార్టీ నేతల నుండి పెద్దగా వ్యతిరేకత ఎదురయ్యేదికాదు. అలాగే సుప్రియా మీద సానుభూతి కూడా ఉండేది. ఈలోపు ఎన్నికలు దగ్గరకు వచ్చేస్తాయి కాబట్టి పార్టీలో ఎవరు నోరెత్తేందుకు కూడా సాహసం చేయలేకపోయేవారు. ఇవన్నీ ఆలోచించుకోకుండా శరద్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయంతోనే పార్టీ చీలిపోయింది. పార్టీని అజిత్ ఎప్పుడైనా చీల్చే ప్రమాదం ఉన్నది. అయితే శరద్ కొంచెం జాగ్రత్తలు తీసుకునుంటే బాగుండేదంతే.

## రాజకీయాలు మాట్లాడే హక్కు గవర్నర్లకు కూడా ఉంది

- మొదటి పేజీ తరువాయి

మానుకోవాలని అన్నామలై సూచించారు. ఈ క్రమంలో తమిళిసై స్పందించారు. కోయింబటోర్ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడిన తమిళిసై.. రాజకీయాలు మాట్లాడే హక్కు గవర్నర్‌లకు ఉందని, వారి అభిప్రాయాలను వెల్లడించే హక్కు ఉందని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే

- మొదటి పేజీ తరువాయి

శాసనసభ వేదికగా సీఎం కేసీఆర్ ప్రకటించిన ఉద్యోగాల భర్తీ కూడా నేటికీ పూర్తి చేయలేదని చెప్పారు. దళితులకు కేటాయించిన రూ.40 వేల కోట్లను ఖర్చు చేయకపోవడం.. మళ్లీ అదే బడ్జెట్ రిపీట్ చేస్తూ.. దళితులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. దళిత యువతలో ఏ ఒక్కరికీ దళితబంధు ఇవ్వలేదన్నారు. సీఎం కేసీఆర్ దళితులతో పాటు అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. దేశంలో అత్యంత అవినీతి ప్రభుత్వం ఉందంటే అది తెలంగాణ ప్రభుత్వమేనని వరంగల్ సభలో స్వయంగా ప్రధానమంత్రి మోదీ చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉన్నా సీఎం కేసీఆర్ పై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. చర్యలు తీసుకోకపోవడం అంటే ప్రత్యక్షంగా ప్రభుత్వ తీరును ప్రోత్సహిస్తున్నట్లే అని చెప్పారు. దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మైత్రి బంధానికి ఇంతకంటే ఏం చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో యువత ప్రధాన పాత్ర పోషించబోతుందని చెప్పారు.

## గవర్నర్ ను బర్తరఫ్ చేయండి.. రాష్ట్రపతికి లేఖ రాసిన స్టాలిన్

- మొదటి పేజీ తరువాయి

ఆమోదంలోనూ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని సీఎం తన లేఖలో పేర్కొన్నారు. మంత్రిని బర్తరఫ్ చేస్తూ గవర్నర్ తీసుకోవడం రాజ్యాంగాన్ని తీవ్రంగా ఉల్లఘించడమేనని స్టాలిన్ తన లేఖలో తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన వారి మనోభావాలను కాపాడేందుకు గవర్నర్ రవి రాజ్యాంగ పదవిలో కొనసాగడం సముచితమా కాదా అనేది రాష్ట్రపతి దృష్టికి వదిలివేస్తున్నట్లు తెలిపారు. గవర్నర్ రవి తమిళనాడులో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, దానివల్ల రాష్ట్రంలో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని లేఖలో పేర్కొన్నారు స్టాలిన్.

## ఉత్తరాది రాష్ట్రాల్లో వర్ష బీభత్సం... 12 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

జాడ తెలియరాలేదు. హిమాచల్ ప్రదేశ్ లో భారీ వర్షాలకు ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందారు. పర్యాటక ప్రదేశం మనాలీలోనూ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇక్కడి వరద ప్రవాహానికి కార్లు కొట్టుకుపోయాయి. మండీ జిల్లాలోని బియాస్ నదిపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జి వరద ఉధృతికి కొట్టుకుపోయింది. హిమాచల్ ప్రదేశ్ లోని 700 రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీలకు రెండ్రోజులు పాటు సెలవులు ప్రకటించారు. కాగా, ఉత్తరాఖండ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరాఖండ్ లో మరో రెండ్రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని ఐఎండీ చెబుతోంది. ఆ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

## విభజన హామీల ఊసేత్తని మోదీ..

- మొదటి పేజీ తరువాయి

బండి సంజయ్ ని ఎందుకు తప్పించారో తెలపాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా పుంజుకోదని విమర్శించారు.
మునుగోడులో తమ పార్టీ బీఆర్?ఎస్ కు సపోర్ట్? చేయకపోతే బీజేపీ గెలిచేదని తెలిపారు. మునుగోడు ఫలితమే కర్ణాటకలో బీజేపీకి ఓటమిని రుచి చూపించిందన్నారు. సీఎం కేసీఆర్ తో ఇది వరకే చాలా సార్లు చర్చలు జరిపామని..
సయోధ్య కుదిరితే వచ్చే ఎన్నికల్లో పొత్తు ఉంటుందని అన్నారు. వరంగల్? వచ్చిన ప్రధాని మోదీ తన ఔన్నత్యాన్ని దిగజార్చుకుని మాట్లాడారని కూనం ఆక్షేపించారు. ఇప్పటికే ఏడు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన బీజేపీ దక్షిణాదిపై ఆశలు పెట్టుకోవడం అత్యాశే అని అన్నారు. బీజేపీ వ్యతిరేక శక్తుల్ని కూడగట్టి 2024 ఎన్నికల్లో అధికారంలోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ దందాలు బయట పెడతం

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు అంతా గమనిస్తునే ఉన్నారని పొంగులేటి అన్నారు. పేదలకు డబుల్ బెడ్రూమ్ అంటూ కేసీఆర్ మోసం చేశారని, పోరపాటున కేసీఆర్ మూడోసారి సీఎం అయితే గుడిసె కూడా లేకుండా చేస్తాడని విమర్శించారు. టక్కరి,మాయ, మోసగాడు కేసీఆర్ అన్నారు. అధికారం ఎపుడూ మీ అబ్బా సొత్తు కాదని హెచ్చరించారు.
ఒక ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పొంగులేటి చెప్పుకోచ్చారు. తమ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని, తనకు కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తెలుసునని వెల్లడించారు.

## సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ ఇద్దరూ ఒక్కటే

హైదరాబాద్ :సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ ఇద్దరూ ఒక్కటేనని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ గంగా నది లాంటిదని, ఇందులోకి ఎంతో మంది వచ్చి స్నానం చేసి పునీతులవుతున్నారని చెప్పారు. ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో రేణుకా చౌదరి మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. సర్వే నివేదికల ఆధారంగానే సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.
రాష్ట్రంలో వ్యవస్థలను కేసీఆర్ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కేటీఆర్, కేసీఆర్‌ల మాటలు పట్టించుకోవాల్సిన పనిలేదన్నారు. మంత్రి హరీశ్ రావు టీవీ సీరియల్స్ రాసుకుంటే భవిష్యత్తు బాగుంటుందని ఎద్దేవా చేశారు. కేంద్రం కూడా ముందస్తు ఎన్నికలకు సిద్ధమవుతోందని చెప్పారు. బీజేపీ ఉత్తరాదిన వంద సీట్లకుపైగా కోల్పోబోతోందన్నారు. బీజేపీ దేశంలో విద్వేషాలను రెచ్చగొడుతోందని, మతతత్వ రాజకీయాలకు ఈ దేశంలో చోటు లేదన్నారు. పార్లమెంట్‌లో అసభ్యంగా, అసహ్యంగా ప్రధాని మోదీ అబద్ధాలు చెబుతున్నారని రేణుకా చౌదరి అన్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మెదక్
10 జూలై 2023
www.subhatelangana.in


# స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి కి ఘన సన్మానం

- బిక్షపతి ప్రత్యేక రాష్ట్రం కోసం చాలా కష్టపడ్డాడు
- బిఆర్ఎస్ ప్రభుత్వం కష్టపడ్డ వారిని గుర్తిస్తుంది
- కరోనా సమయంలో బిక్షపతి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేయించారు
- టేక్మాల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప



**శుభ తెలంగాణ** :మెదక్ జిల్లా తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం మార్వెల్లికి చెందిన మాట్యం భిక్షపతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది ఈ సందర్భంగా శనివారం నాడు సంగారెడ్డి లో మఠం బిక్షపతి గారి నివాసంలో రంగ సన్మానించారు టేక్మాల్ మండలానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్దయ్య నాయి కోటి భాస్కర్ మఠం బిక్షపతి గారిని ఘనంగా సన్మానించారు ఈ క్రమంలో భక్తుల వీరప్ప మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించరు అని అన్నారు తెలంగాణ జాగృతి లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా సేవలు చేశారు కరోనా సమయంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డైలీ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి ప్రజల హృదయాలలో మంచి పేరు మఠం బిక్షపతి సంపాదించుకున్నారు బిక్షపతి గారు కరోనా సమయంలో చాలామందికి సహాయం చేశారు అకోలా జాతీయ రహదారిపై కరోనా సమయంలో హైదరాబాద్ కూలి వెళ్లిన వారిలో కరోనా వలన ఇబ్బంది పడుతూ స్వరాష్ట్రానికి వెళుతున్న కూలీలు కాలినడకతో వెళుతున్న సందర్భంలో వారికి దుప్పట్లు భోజనం వ్యవసాయ సరుకులు అందించారు ఎటువంటి ఎన్నో సహాయాలు చేశారు అని భక్తుల వీరప్ప గుర్తు చేశారు తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు ఇలాంటి వారిని కెసిఆర్ ప్రభుత్వం గుర్తించి కీలక పదవులు ఇవ్వడం మాకు సంతోషంగా ఉందని టేక్మాల్ మండలం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్దయ్య నాయి కోటి భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఆషాడ మాస బోనాలు వన భోజనాలు..



**శుభ తెలంగాణ** :ఉమ్మడి నిజాంబాద్ జిల్లా మోస్ర మండలం గోవూరు గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా ప్రజలందరూ అమ్మవారికి బోనాలు నైవేద్యాలతో ఊర పండుగను ఊరి పోలిమేరలో పూజలు నిర్వహించి గుమ్మడికాయతో సమర్పించి ప్రజలందరూ కలిసి బోనాలతో మహంకాళి అమ్మవారికి గ్రామదేవతలకు ఊరేగింపుగా వెళ్లి అంగరంగ వైభవంగా పూజలు నైవేద్యాలు సమర్పించి వనభోజనాలు చేసి పండగ వాతావరణం లో ఘనంగా ఆనంద ఉత్సవాల తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.

# బీసీ గురుకుల పాఠశాల అల్లాదుర్గంలోనే కొనసాగించాలి

- అల్లాదుర్గం కేంద్రంగా టేక్మాల్ రేగోడు అల్లాదుర్గం మండలం లో కొనసాగాలి
- మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల మంజూరు ఏమయ్యే
- గత నాలుగు సంవత్సరాలు గడుస్తుంది
- అల్లాదుర్గం నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు కాంచరి బ్రహ్మం



**టేక్మాల్ శుభ తెలంగాణ** : మెదక్ జిల్లా అల్లాదుర్గం నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు కే బ్రహ్మం మాట్లాడుతూ అల్లాదుర్గం కేంద్రంగా టేక్మాల్, రేగోడు, అల్లాదుర్గం మండలాల పేద బీసి విద్యార్థుల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల మంజూరు చేసి గత నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇంకా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ%శీ% చిన్న కంజర్లలో నే కొనసాగుతుంది. దీనిని తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాం. ఇట్టి పాఠశాల ఈ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో లేకపోవడం వలన తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయమై నేరుగా జిల్లా కలెక్టర్ మెదక్ గారికి, పోస్ట్ ద్వారా స్థానిక మంత్రి హరీష్ రావు గారికి వినతి చేయడం జరిగింది. స్థానిక ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారు కనీసం ఈ అకాడమిక్ ఇయర్ అన్న అల్లాదుర్గం మండలానికి తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేసాం. కానీ బాధాకరమైన విషయం ఏమిటంటే మాకు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు ఇట్టి పాఠశాలను రాయికోడు మండలం లేదా వట్పల్లి మండలానికి తరలిస్తున్నట్టుగా తెలిసినది. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అల్లాదుర్గం అభివృద్ధి విషయంలో దయచేసి అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని కోరుతున్నాము. ఇప్పటికైనా స్థానిక నాయకులైనటువంటి ఎంపీపీ, జడ్పిటిసి, గార్లు పట్టించుకోవాలని సవినయంగా కోరుతా ఉన్నాం. గతంలో కూడా ఎవరు పట్టించుకోకనే మార్కెట్ యార్డ్, మోడల్ స్కూల్ ఇక్కడ నుండి తరలిపోయాయని గుర్తు చేస్తున్నాము. ఈ సందర్భంగా మా యొక్క సలహా ప్రకారం అధికార పార్టీ నాయకులకు దయచేసి తెలిపేది ఏమంటే అల్లాదుర్గం జూనియర్ కళాశాల లో బీసీ గురుకుల పాఠశాలను తాత్కాలికంగా ఏర్పాటు చేసి, అల్లాదుర్గం బాలికల ఎస్సీ హాస్టల్ భవనం ఖాళీగా ఉంది కాబట్టి ఇట్టి భవనంలో జూనియర్ కళాశాల షిఫ్ట్ చేస్తే ఇట్టి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని దయచేసి పనికి నాయకులు దీని గురించి ఆలోచన చేయవలసిందిగా వారిని కోరుతున్నాం. ఆ విధంగా వీలుకాని పక్షంలో గురుకుల పాఠశాలను అల్లాదుర్గం, రేగొడ్ టేక్మాల్ మండలాలలో ఎక్కడ భవనం అందుబాటులో ఉంటే అక్కడ ఏర్పాటు చేసిన మంచిదే కానీ సంగారెడ్డి జిల్లాలో నీ ఇతర మండలాలకు తరలిస్తే మాత్రం మేము సహించేది లేదు. దీనికోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమే అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కాలరాములు, జేఏసీ నాయకులు బేతయ్య, కృష్ణ, బద్రీనాథ్ ,రామయ్య, వీరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ వాసులతో ఆత్మీయ సమ్మేళనం...



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ** :ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి ని సన్మానించారు. పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఇంక కొన్ని చిన్న,చిన్న సమస్యలు ఉండడం జరిగింది అని తెలిపారు. వాటిని కూడా పరిష్కారం చేయాలని కోరారు. దానిలో భాగంగా కొన్ని కాలనీల యందు సీసీ కెమేరాలు ఎర్పాటు చేయాలని కోరారు. అలాగే కొన్ని కాలనీల యందు అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే కొన్ని కాలనీల యందు డ్రైన్స్ వ్యవస్థ చిన్నగా ఉండడం జరిగింది. వాటి స్థానంలో పెద్ద లైన్స్ వేయాలని కోరారు. అలాగే కొన్ని కాలనీల యందు కరెంటు స్తంభాలు,నూతన ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు చేయాలని కోరారు. అలాగే నూతన పార్కులు నిర్మించాలని కోరారు. సీనియర్ సిటీజన్ల కోసం భవనాలు నిర్మించాలని కోరారు. అలాగే సర్వీస్ రోడ్లు వెడల్పు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బినగర్ నియోజకవర్గన్నీ ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని గుర్తు చేశారు. దాదాపు అన్ని కాలనీల రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే లోవోల్టేజ్ సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఎర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. కరెంటు పోల్స్ ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి నూతన పోల్స్ ఎర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే దెబ్బతిన్న బిటీ, సీసీ రోడ్ల స్థానంలో నూతన రోడ్లు నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు. గతంలో సీసీ కెమెరాల కోసం మా యొక్క కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన వారి అందరికి తప్పకుండా సీసీ కెమెరాలు ఎర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మంచినీటి సమస్య ఎక్కడ ఉందో గురించి తగు పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు కూడా చేపట్టడం జరిగింది అని తెలిపారు. ప్రణాళికబద్దంగా అన్ని కాలనీ వాసులకు డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే స్ట్రీట్ లైట్స్ లేని కాలనీలు గుర్తించి కొన్ని రోజుల్లో లైట్స్ వెయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఓపెన్ స్థలం ఉన్న కాలనీల యందు కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే ఓపెన్ జిమ్స్ కూడా ఎర్పాటు చేస్తామని తెలిపారు. వర్షపునీరు చేరడం వల్ల కొన్ని కాలనీలు మునగడం జరుగుతున్న విషయం మా దృష్టికి తీసుకువచ్చారు. దానిలో భాగంగా అట్టి సమస్య పరిష్కారం కోసం బాక్స్ డ్రైన్స్ పనులు చేపట్టడం జరిగింది అని తెలిపారు. అలాగే వృధాగా ఉన్న పార్కులను అభివృద్ధి చేసి,అందులో బోరు వెయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మన్సూరాబాద్ పెద్ద చెరువును ఇటీవల గ్రీన్ లీవ్స్ సంస్థ దత్తత తీసుకోవడం జరిగింది అని తెలిపారు. రాబోయే పెద్ద చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో కొన్ని కాలనీల యందు రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి 118 జీఓ తెచ్చి వారికి ఉపశమనం కలిగించడం జరిగింది అని గుర్తు చేశారు. అలాగే డంపింగ్ యార్డు స్థలంలో రాబోయే రోజుల్లో అద్భుతమైన పులావణం ఎర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎల్బినగర్ చంద్రపురి కాలనీ ప్రధాన రహదారి వద్ద రాత్రిపూట తీవ్ర ఇబ్బందులు గురిఅవుతున్న నేపథ్యంలో చుట్టుపక్కల కాలనీ వాసులకు రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్యల నుంచి పరిష్కారం చూపడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే సర్వీస్ రోడ్డు వెడల్పు గురించి అధికారులచే చర్చించి తగు పరిష్కారం చూపెట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఎల్బినగర్ కూడలిని ఫ్రీ సిగ్నల్ వ్యవస్థగా చేయడం జరిగిందని తెలిపారు. వందల కోట్ల రూపాయలు నిధులు తెచ్చి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. దానిలో బాగంగా మీ యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు. ఎల్బినగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో నిర్మాణం కూడా చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ఛైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్,సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్,మాజీ డివిజన్ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి నేత,బాలరాజు గౌడ్,రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి,జగదీష్ గౌడ్, వివిధ కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీల కంటే సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ..





**శుభ తెలంగాణ** : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో ఆదివారం రోజు నీల కంటి సంఘ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా నిల కంటి కులస్తులు అమ్మవారికి పూజలు జరిపిన అనంతరం మేకలను బలి ఇచ్చారు. ఈ సందర్భంగా నిలకండి సంఘం అధ్యక్షులు మరగల దయానంద్ సెక్రెటరీ లోక శివకుమార్ మాట్లాడుతూ నీల కంటి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా బోనాల పండుగ నిర్వహించడం జరిగిందని , బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి రెండు మేకలను కోసి కులస్తులు అందరం కలిసి ఏకతాటిపై ఉండి మూకుమ్మడిగా వనభోజనాలు చేయడం జరిగిందని అన్నారు. వారు మాట్లాడుతూ, సంవత్సరానికి ఒకరోజు కులస్తులు అందరం కలిసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషదాయకంగా ఉందని, కులస్తులందరూ సమానమేనని, ఎవరు గొప్ప పేద అనే తేడా లేకుండా అందరం ఒకటేనని భావన కలగాలని ఉద్దేశంతో అందరం కలిసి చేయడం శుభ పరిణామం అన్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించిన అనంతరం అమ్మవారు నీలకంటి కులస్తులందరిని చల్లగా చూడాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అందరి కుటుంబాలలో వెలుగు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారిని వేడుకున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పిట్లం మండలంలోని 55 నీలకంటి కుటుంబాల కులస్తుల పాల్గొనడం విశేషం.

# తొర్రూరు టిఎస్ఆర్టిసి డిపోలో t9 స్కీం ప్రారంభం



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :మహబూబాబాద్ జిల్లా, డివిజన్ కేంద్రంలోని, సమాచారం ఏమనగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు, జూలై మాసం,2023 నుండి, టీ, 9, కొత్త పథకాన్ని, టి ఎస్ ఆర్ టి సి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్రంలో అన్ని డిపోల నందు , ఈ స్కీమును ప్రారంభించాలని, ఆదేశించారు, వారి ఆదేశాలకు అనుగుణంగా, మేము మా తొర్రూరు డిపో నందు, ఈ స్కీమును ప్రారంభించామని, తొర్రూర్ డిపో మేనేజర్ పరిమళ, ఒక ప్రకటనలో తెలియజేశారు, ముఖ్యంగా దీని ఉద్దేశం ఏమంటే, పల్లె వెలుగు బస్సు నందు, ప్రయాణించే ప్రయాణికులు, మహిళలు అయితే, 12, సంవత్సరాలు, దాటిన వారై ఉండాలి, పురుషులు అయితే, కేవలం 60 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే, ఈ స్కీము కు ప్రస్తుతం అర్హులు, దీని విధి విధానం ఎలా అంటే, తొర్రూరు నుండి, వరంగల్ కి వెళ్ళాలి అంటే ప్రస్తుతం టికెట్ ధర, 60 రూపాయలు ఉంది, అప్ అండ్ డౌన్ టికెట్ ను కలిపితే,120 , రూపాయలు అవుతుంది, ఈ స్కీమ్ ప్రకారము వెళ్తే, 20 రూపాయలు తగ్గింపు ఉంటుంది, అదేవిధంగా అనుమకొండ కి వెళితే, అప్ అండ్ డౌన్ కి 140 ఉంటే, ఈ స్కీం ద్వారా వెళ్తే, 40 రూపాయలు తగ్గిస్తారు,, అంతేకాదు, పల్లె వెలుగు బస్సు నందు, 50 కిలోమీటర్ల కు పైబడి ప్రయాణించే వారికి, ఎంత దూరానికైనా ఈ స్కీం రాయితీ వర్తిస్తుంది అని తెలియజేశారు, 50 కిలోమీటర్ల లోపు ప్రయాణించే వారికి ఇది వర్తించదని తెలియజేశారు, ఇంకో ముఖ్య విషయం ఏమంటే, టీ9 స్కీమ్ ప్రకారము, తప్పనిసరిగా అప్, అండ్ డాన్ టికెట్ ఒకటేసారి తీసుకోవాలి , అలా అయితేనే రాయితీ వర్తిస్తుంది, అంతేకాదు, దీని సమయపాలన, ఉదయం 9 గంటల నుండి, రాత్రి 9:00 వరకు, ఆ టికెట్ చెల్లింపు ఉంటుంది, ఏరోజు టికెట్టు ఆ రోజుకు మాత్రమే వర్తిస్తుంది, అంతేకాదు పల్లె వెలుగు టు పల్లె వెలుగు మాత్రమే ఇది వర్తిస్తుంది, ఒకవేళ సమయానికి పల్లె వెలుగు దొరకని సమయంలో, ఎక్స్ప్రెస్ లో వెళ్లదలుచుకుంటే, ఈ టికెట్ తో పాటు, కాంబో టికెట్ అని, చెప్పి, 20 రూపాయలు చెల్లిస్తే, ఎక్స్ప్రెస్లలో మళ్లీ మనం మన గమ్యానికి చేరుకోవచ్చు, మరొక విషయమేమంటే, మనం రాత్రి 9 గంటల వరకు, మనం చేరవలసిన గమ్యానికి చేరుకునేలా టైం సెట్ చేసుకోవాల్సి ఉంటుంది, అలా అయితేనే ఈ స్కీమ్ వర్తిస్తుంది అని తెలియజేశారు..

# ఘనం గా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం



**శుభ తెలంగాణ** : తొర్రూర్ డివిజన్ కేంద్రము లోని స్థానిక పట్టణ,అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 75 లో ఆవిర్భావ వేడుకలు తొర్రూరు లో ఘనం గా నిర్వహించడం జరిగింది.స్థానిక బిసి హాస్టల్ వద్ద ఎబివిపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఎబివిపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు గంగదారి సిద్దు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భం మాట్లాడుతూ ప్రపంచం లో అతి పెద్ద విద్యార్థి సంఘం గా ఎబివిపి ప్రఖ్యాతి గాంచింది అని తెలిపారు.కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విద్యార్థుల సమస్యల పై ముందుండి పోరాటం చేస్తుంది ఎబివిపి అని తెలిపారు.కేవలం విద్యార్థుల సమస్యల పై కాకుండ విద్యార్థుల లో జాతీయత ,సామాజిక స్పృహ కలిగించే అనేక కార్యక్రమాలను ఎబివిపి చేపట్టి విద్యార్థుల లో దేశభక్తిని పెంపొందించే విధంగా క్రృషి,చేస్తోందని,తెలిపారు.తెలంగాణ ఉద్యమం లో ముందుండి పోరాటం చేసి రాష్ట్ర అసెంబ్లీ ని ముట్టడించి తెలంగాణ విద్యార్థుల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పడం జరిగింది.అని,తెలిపారు.నిరంతరం విద్యార్థుల సమస్యల పై పోరాటం చేస్తున్న ఎబివిపి లో ప్రతీ విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో ఎబివిపి నాయకులుశ్రీకాంత్,శివ,సాయి,మహేష్,ఉపేందర్,తదితరులు,పాల్గొన్నారు

# నూతన చైర్మన్ బిక్షపతి ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**శుభ తెలంగాణ** : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల బిఆర్ఎస్ నాయకులు నూతనంగా సీఎం కేసీఆర్ గారి చే నియమితులైన తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన మఠంబిక్షపతి స్వామి గారి ని వారి యొక్క నివాసంలో రాయికోడ్ మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బస్వరాజ్ పటేల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పటేల్, అంబుపటేల్, అశోక్, ధర్మాపూర్ గ్రామ అధ్యక్షులు హనుమంతరావు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి

- మరణించిన జంగయ్య కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాం
- హాస్పిటల్ బిల్లు కట్టలేని స్థితిలో విషయం తెలుసుకొని 2.90 లక్షలు బిల్లు మాకు చేయించిన ఘనత
- తన నివాసంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు
- తక్షణ సాయం కింద పదివేల రూపాయలు అందివేత



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**మంచాల మండలం చిత్తాపూర్ గ్రామానికి చెందిన ఏర్పుల జంగయ్య (36) మెదడు సంబంధిత వ్యాధితో బాధ పడుతూ జూన్ 18న దిల్?సుఖ్?నగర్ లోని శాలివాహన హాస్పిటల్ లో చేరాడం జరిగింది.అతని ఇద్దరు చిన్న పిల్లలు, భార్య తల్లిదండ్రులు అంతా అతని మీదే ఆధారపడి జీవనం కొనసాగిస్తారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో ఆపరేషన్ మందులకు అయిన ఖర్చు 5లక్షల రూపాయలు గ్రామ పెద్దలు, బంధువులు, స్థానికులు అందరూ కలిసి చందాలు వేసుకొని కట్టి ఆపరేషన్ చేయించడం జరిగింది.12 రోజుల పాటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆపరేషన్ వికటించి జూలై 1న జంగయ్య మరణించారు. అయితే మిగతా ట్రీట్మెంట్ కర్చులు, హాస్పిటల్ బిల్లు మొత్తం 2.90.000/- (రెండు లక్షల తొంబై వేలు) అయింది.దీనితో హాస్పిటల్ బిల్లును మాఫీ చేయించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే ను సంప్రదించగా బిల్లు లో తొంబై వేల రూపాయలు మాత్రమే మాఫీ చేయించగలము అని వారు చేతులు ఎత్తేయడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ నిరుపేద కుటుంబం పడుతున్న ఇబ్బందులను చూసి గ్రామ పెద్దలు అంతా కలిసి ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి సంప్రదించారు.వెంటనే రాంరెడ్డి ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకొని వారి దీనస్థితిని చూసి చలించిపోయిన దండెం రాంరెడ్డి వెంటనే హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి హాస్పిటల్ బిల్లు మొత్తం 2.90.000/- ను పూర్తిగా మాఫీ చేయించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.

జంగయ్య నివాసంలో ఆదివారం తన దశదిన కర్మ సంతాప కార్యక్రమం ఉండడం వలన వారి నివాసానికి వెళ్లిన టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి ఆయన చిత్రపటానికి పుష్ప గుచ్ఛాలతో నివాళులు అర్పించి, అతని భార్య లావణ్య, పాప, బాబు,అతని తండ్రి బిక్షపయ్యా , తల్లి గాలమ్మ లతో మాట్లాడి వారికి 10.000/- (పదివేలు) ఆర్థిక సహాయంలి అందజేశారు. ఆ కుటుంబానికి ఎటువంటి అవసరాలు ఉన్న ఇబ్బందులు ఉన్న అండదండగా ఉంటానని ధైర్యం చెప్పడం జరిగింది.ఈ సంతాప కార్యక్రమంలో పాలకూర ఐలేష్ గౌడ్, గ్యారకిషన్, ఏర్పుల శ్రీనివాస్, సడవల విజయ్ కుమార్, మైసయ్య, జంగయ్య, గాయకుడు కుమార్, నర్సింహా, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నర్సింగ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్ ముదిరాజ్, ఉసిగారి మధు, శ్రీకాంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ గారిని స్వాగతించిన పెదగాని



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**నిన్నటి రోజున ప్రధాని మోడీ వరంగల్ పర్యటన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పెదగాని సోమయ్య ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. మామునూరులో ప్రత్యేక హెలీ కాప్టర్లో ల్యాండ్ అయిన ప్రధాని మోడీని పార్టీ ముఖ్య నేతలతో కలిసి పెదగాని సోమయ్య కలిసే అవకాశాన్ని దక్కించుకున్నారు. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సాంప్రదాయం ప్రకారం పెదగాని అభివాదం చేయగా ప్రతిగా ప్రధాని అభివాదం చేశారు. ఈ సందర్భంగా పెదగాని మాట్లాడుతూ....

పేదరికంలో పుట్టి చాయ్ అమ్మిన వ్యక్తి నేడు భారత ప్రధానియై ప్రపంచం లో అత్యంత శక్తిమంతమైన నేతగా ఎదిగారని కీర్తించారు.

దేశభవిష్యత్ ను మార్చిన డైనమిక్ లీడర్ నరేంద్ర మోడీ అని కొనియాడారు.

వరంగల్ లో రూ. 6100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం తెలంగాణ రాష్ట్రంపై ప్రధానికి ఉన్న మమకారాన్ని తెలియజేస్తుందన్నారు.

మోడీ విధానాల వల్ల భారత్ శక్తివంతమైన, సుసంపన్నమైన దేశంగా విలసిల్లుతుందని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ ప్రపంచాన్ని నడిపించగల సత్తా ఉన్న నాయకున్ని దేశానికి ప్రధాని గా అందించిందని గుర్తు చేశారు.ప్రదాని మోడీ గారి ని స్వాగతించడం తన జీవితంలో ఎన్నటికీ తీపి గుర్తుగా జీవితాంతం ఉంటుంది అని,ఈ అరుదైన అవకాశం కల్పించినందుకు రాష్ట్ర పార్టీ కి ధన్యవాదాలు తెలిపారు.

## బోనాల ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.....



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,132 డివిజన్(జీడిమెట్ల)లోని జైరాం నగర్ లో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,131 కుత్బుల్లాపూర్ డివిజన్ ఇంచార్జ్ ఇరుగు రాధాకృష్ణ,మిద్దెల సీతారాం రెడ్డి,రాకేశ్,దుర్గా ప్రసాద్,లక్ష్మణ్,బండి సాయి,నరేశ్,శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీని రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదు



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**భవిష్యత్తు తరాలకు, పర్యావరణానికి ప్రమాదం అని టీపీసీసి సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మల్రి నిరంజన్ రెడ్డి,జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి,టి.జె. యస్ అధ్యక్షులు కోదండరాం అన్నారు ఈ సందర్భంగా మల్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యాచారం మండల్ పరిధిలోని కుర్మిద్ధ,తాడిపర్తి, మేడిపల్లి, నానక్ నగర్, వివిధ గ్రామాలలో ఫార్మాసిటీ వలన గొలుసు కట్టు చెరువులు కుంటలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.రైతులకు పర్యావరణానికి భవిష్యత్ తరాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు.ఫార్మా కంపెనీలు విసర్జించే విషపూరితమైనటువంటి రసాయనాల వలన ఏర్పడే కాలుష్యంతో గాలి, నీరు,నేల విషపూరితమై భవిష్యత్ తరాలకు ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. ఫార్మాసిటీ వలన ఎటు 50 కిలోమీటర్ల వరకు గొలుసుకట్టు చెరువులు కాలుష్యంతో నిండిపోయే ప్రమాదం ఉందని ఈతరమే కాదు రాబోయే తరాల జీవజాతుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని అన్నారు.పాలకుల అవినీతికి దురాశతో పచ్చని పంట పొలాలకు విషాన్ని వెదజల్లి విధ్వంసం చేయబోతున్నారు అని అన్నారు. ఫార్మా కంపెనీలు విసర్జించే విషపూరితమైనటువంటి రసాయన వల్ల పచ్చని పంట పొలాలను నాశనం చేయాలని చూస్తున్నారు. ఈ ప్రాంతాన్ని కాపాడుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం వెంటనే ఫార్మసిటిని రద్దుచేసి ఈ ప్రాంత ప్రజలను పంట పొలాలను పర్యావరణాన్ని కాపాడాలన్నారు, ఈ కార్యక్రమంలో కురుమిద్ద, నానక్ నగర్, తాడిపర్తి సర్పంచులు పెద్దులు, రాజశేఖర్ రెడ్డి,రమేష్, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి నాయకులు దార సత్యం,సరస్వతి, గణేష్, శ్రీకాంత్, వెంకటేష్,మరియు కమలాకర్ రెడ్డి ,ప్రదీప్ రెడ్డి,తిరుమల్ రెడ్డి, స్థానిక ప్రజలు, రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మాల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగొని శివ కృష్ణ హాజరై అనంతరం మాట్లాడుతూ

ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో పురుడుపోసుకొని,దేశంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా ఏబీవీపీ విరాజిల్లుతుంది, ఏబీవీపీ ఒక యూనివర్సిటీలో పురుడు పోసుకొని దేశంలో 7000 స్థలాలు,864 యూనివర్సిటీలో ఏబీవీపీ పని చేస్తూ ఉంది. ఏబీవీపీ జ్ఞానం శీలం ఏకత, అనే మూడు పదాలను వేదాలుగా మలుచుకొని జాతీయ పునర్నిర్మాణం కోసం జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా చేసుకొని ఈ దేశంలోపల విద్యార్థి పరిషత్ పనిచేస్తా ఉంది. స్వామి వివేకానందనీ స్ఫూర్తిగా తీసుకొని స్వామి వివేకానంద మాట ఏబీవీపీ బాటగా మలుచుకొని ఈ దేశంలో విద్యార్థి పరిషత్ పనిచేస్తా ఉంది ఏబీవీపీ ఈ దేశంలో విద్యారంగ సమస్యలపై అనుక్షణం పోరాటం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ఏబీవీపి పాత్ర చాలా పెద్దది, ఏబీవీపీ విద్యారంగ సమస్యలతో పాటు ఈ దేశంలో ఏ విపత్కర పరిస్థితి వచ్చినా ముందుండి ఆ సమస్యను పరిష్కరించడంలో ఏబీవీపీ ముందుండి పనిచేస్తుంది. ఈ దేశంలో అనేక రకాల సమస్యలను పరిష్కరించడంలో ఏబీవీపీ పాత్ర చాలా పెద్దది,ఏబీవీపీ కాశ్మీర్ ను కావచ్చు అంశాన్ని కావచ్చు భారతదేశ భూభాగంలో భాగస్వామ్యం చేయడానికి ఏబీవీపీ కీలక పాత్ర పోషించింది.ఏబీవీపీ జెండా కోసం జాతీయ జెండా కోసం ఈ దేశంలోపల ఎంతోమంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అమరులైనారు. ఈ దేశంలో విద్యార్థి పరిషత్ విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యలు పై అనుక్షణం స్పందిస్తూ, దేశ భవిష్యత్తు కోసం అనుక్షణం పోరాటం చేస్తుంది .కాబట్టే ఈరోజు విద్యార్థి పరిషత్ దేశంలో అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్గా ఏబీవీపీ పని చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ హాస్టల్స్ కన్వీనర్ దొంతగొని నారేదర్, గణేష్ ,చినటు, గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మించాసందీప్ ,శివ ,వంశీ,వంశీ,కిరణ్,హరి,రవి,గణేష్ ,ప్రసాద్,శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :**యాచారం మండలంలో గాండ్లగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీ ఉపాధ్యక్షుడు రంగారెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా రెడ్డి వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా మస్క్ అనిల్, ఉపాధ్యక్షులు మాసరమణి భాష, గడ్డం కృష్ణ, సలహాదారులు అంజయ్య,లక్ష్మయ్య, మండల ఉపాధ్యక్షుడిగా బోయిని వెంకటయ్యని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంది పదవులపై చెప్పిన నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్సి చైర్మన్ నాయిని నర్సింహా, యాచారం మండలం మాజీ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, జిల్లా సెక్రెటరీ ఉప్పల భాస్కర్, సుధీర్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ పాశం జయప్రకాష్, అంజయ్య, వెంకటరెడ్డి ,అబ్బయ్య, పెంటయ్య, మహేందర్ ,రాఘవరెడ్డి ,గణేష్ ,దశరథ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,పాషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పట్ల నిర్విరామంగాపోరాటం చేసేది ఏబీవీపీ



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చౌరస్తాలో ఘనంగా ఏబీవీపీ 75వ ఆవిర్భావ దినోత్సవం జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ నాయకులు వంగ.సంజీవ రెడ్డి ఏబీవీపీ జండా ఆవిష్కరణ చేసి వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో పురుడుపోసుకొని,దేశంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా ఏబీవీపీ విరాజిల్లుతుంది,ఏబీవీపీ ఒక యూనివర్సిటీలో పురుడు పోసుకొని దేశంలో 7000 స్థలాలు,864 యూనివర్సిటీలో ఏబీవీపీ పని చేస్తూ ఉంది,ఏబీవీపీ జ్ఞానం శీలం ఏకత,అనే మూడు పదాలను వేదాలుగా మలుచుకొని జాతీయ పునర్నిర్మాణం కోసం జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా చేసుకొని ఈ దేశంలోపల విద్యార్థి పరిషత్ పనిచేస్తా ఉంది. స్వామి వివేకానందనీ స్ఫూర్తిగా తీసుకొని స్వామి వివేకానంద మాట ఏబీవీపీ బాటగా మలుచుకొని ఈ దేశంలో విద్యార్థి పరిషత్ పనిచేస్తా ఉంది. ఏబీవీపీ ఈ దేశంలో విద్యారంగ సమస్యలపై అనుక్షణం పోరాటం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ఏబీవీపి పాత్ర చాలా పెద్దది,ఏబీవీపీ విద్యారంగ సమస్యలతో పాటు ఈ దేశంలో ఏ విపత్కర పరిస్థితి వచ్చినా ముందుండి ఆ సమస్యను పరిష్కరించడంలో ఏబీవీపీ ముందుండి పనిచేస్తుంది. ఈ దేశంలో అనేక రకాల సమస్యలను పరిష్కరించడంలో ఏబీవీపీ పాత్ర చాలా పెద్దది,ఏబీవీపీ కాశ్మీర్ అంశాన్ని కావచ్చు భారతదేశ భూభాగంలో భాగస్వామ్యం చేయడానికి ఏబీవీపీ కీలక పాత్ర పోషించింది,ఏబీవీపీ జెండా కోసం జాతీయ జెండా కోసం ఈ దేశంలోపల ఎంతోమంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అమరులైనారు.నేషన్ ఫస్ట్ సెల్ఫ్ నెక్స్ట్ అనే కాన్సెప్ట్ తో పనిచేస్తు,విద్యార్థి శక్తి జాతీయ శక్తి అని ఈ దేశంలో విద్యార్థి పరిషత్ విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యలు పై అనుక్షణం స్పందిస్తూ,దేశ భవిష్యత్తు కోసం అనుక్షణం పోరాటం చేస్తుంది.కాబట్టే నేడు విద్యార్థి పరిషత్ దేశంలో అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్గా ఏబీవీపీ పని చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లా ఫోరమ్ కో కన్వీనర్ సాయి ధన్ రాజ్,జిల్లా హాస్టల్స్ కన్వీనర్ జగదీశ్,ఎస్ ఎఫ్ డి కన్వీనర్ సందీప్,నాయకులు పవన్,విక్రమ్,సాయి కిరణ్,వరుణ్, అమృత్,పూర్వ నాయకులు శశిధర్ రెడ్డి,సాయి చందు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాలను ప్రారంభించిన సర్పంచ్



**శుభ తెలంగాణ :**గీసిగొండ మండలంలోని మరియాపురం గ్రామంలో సర్పంచ్ అల్లం బాల్రెడ్డి. తన సొంత ఖర్చులతో . సెయింట్ జాన్ పాఠశాలలో. విద్యార్థుల కోసం భోజనశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజం చదువుతోనే గుర్తింపు. గౌరవం లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ రాజా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## జులై 12న పాఠశాలలు, ఇంటర్ కళాశాలల రాష్ట్ర వ్యాప్తంగా బంద్



**శుభ తెలంగాణ :** లెఫ్ట్ స్టూడెంట్స్ యూనియన్స్ పిలుపు రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12 న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్ లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ రోజు 9-7-2023రొజున విస్డమ్ స్కూల్ వరంగల్ ఎల్ బి నగర్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ పోస్టర్ కార్యక్రమంలో ఏ ఐ ఫ్ డిఎస్ జిల్లా అధ్యక్షులు గూడ సాయిరాం, ఏ ఐ ఎస్ బి ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎండి రోహిత్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ పి డి ఎస్ యు నగర ఉపాధ్యక్షులు అర్జున్, శశిధర్ ఫోర్గాన్ సాజిత్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com